క్లుప్తంగా

నూతన వైద్యాధికారుల బాధ్యతల స్వీకరణ


నూతన వైద్యాధికారులతో పీహెచ్‌సీ సిబ్బంది

హుకుంపేట: మండలంలోని ఉప్ప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు స్వర్ణలత, రేఖ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న వైద్యాధికారులు ఇటీవల బదిలీపై వెళ్లడంతో వారి స్థానంలో వచ్చి చేరారు. వీరికి సిబ్బంది ఘన స్వాగతం పలికారు. సక్రమంగా విధులు నిర్వహిస్తూ సిబ్బంది సహకారంతో గిరిజనులకు మెరుగైన వైద్య సేవలందిస్తామని ఈ సందర్భంగా నూతన వైద్యాధికారులు తెలిపారు. సిబ్బంది సన్యాసిరావు, సింహాచలం, మహేష్ పాల్గొన్నారు.

18 ఏళ్లు నిండిన వారికి ఓటు హక్కు


మాట్లాడుతున్న తహసీల్దారు తిరుమలరావు

కొయ్యూరు: 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ విధిగా ఓటు హక్కు కలిగి ఉండాలని తహసీల్దారు తిరుమలరావు సూచించారు. కాకరపాడు కళాశాల విద్యార్థులతో ఆయన రాజేంద్రపాలెం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని కోరారు. రెవెన్యూ సిబ్బంది దుమతి సత్యనారాయణ, ఆర్ఐలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

43 మంది రోగులకు వైద్య పరీక్షలు


రోగులను పరీక్షిస్తున్న వైద్యాధికారి

రాజవొమ్మంగి: ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమంలో భాగంగా వెలగలపాలెంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఇక్కడ 43 మంది రోగులను డాక్టర్ నాగార్జున పరీక్షించారు. నలుగురు గర్భిణులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. వీరితోపాటు బీపీ, సుగర్ వ్యాధిగ్రస్తులకు మందులు అందజేశారు. తాళ్లపాలెంలో బుధవారం ఈ కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు. ఎంఎల్‌హెచ్‌పీ రమ్య, ఏఎన్ఎం రత్నం, 104 డీఈవో శ్రీనివాస్, పైలెట్ కనకరాజు పాల్గొన్నారు.

మంచాలు, దుప్పట్లు పంపిణీ

కొయ్యూరు: అంతాడ పంచాయతీ కొత్తపల్లిలో కొన్ని నెలల కిందట గృహాలు కాలిపోయిన బాధితులకు ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ అండగా నిలిచింది. యోగా ఉపాధ్యాయుడు జలుమూరి వెంకట గిరిబాబు, ఫారెస్ట్ సెక్షన్ అధికారి ధన భాగ్యలక్ష్మి మంగళవారం మూడు మంచాలను, దుప్పట్లను పంపిణీ చేశారు. సర్పంచ్ చంద్రరావు వీటిని అందజేశారు. విశాఖపట్నం యోగా టీచర్ అరుణకుమారి వీటిని పంపించారన్నారు.

15 మందికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు

రంపచోడవరం: స్థానిక ఏరియా ఆస్పత్రిలో మంగళవారం 15 మందికి ట్యూబెక్టమీ కుటుంబ శస్త్ర చికిత్సలు చేశామని సూపరింటెండెంట్ డాక్టర్ కె. లక్ష్మి తెలిపారు. మండలంలోని నర్సాపురం, చుట్టు పక్కల గ్రామాల నుంచి వారంతా వచ్చారన్నారు. శస్త్రచికిత్సలను గైనకాలజిస్ట్ డాక్టర్ లక్ష్మి నిర్వహించారు. ఇతర పీహెచ్‌సీ నుంచి వచ్చిన డాక్టర్లకు ఆపరేషన్ గురించి శిక్షణ ఇచ్చారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వల్ల తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉంటారని ఆమె తెలిపారు.

బస్టాండ్ నిర్మించాలని వినతి

మారేడుమిల్లి: మండల కేంద్రంలో బస్టాండ్ నిర్మించాలని రాష్ట్ర దళిత సమాజ్ సేవ సంస్థ అధ్యక్షుడు బి.ఎస్ రాజు మంగళవారం ఎంపీడీవో వివేక్, తహసీల్దారు శ్రీనివాసురావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఇక్కడ 15 సంవత్సరాలుగా బస్టాండ్ లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దాంతో బస్సులు రహదారిపై నిలిపేస్తున్నారని, బాత్‌రూమ్ లేక మహిళలు నానా అవస్థలు పడుతున్నారని వాపోయారు.

అమ్మఒడి.. ఆనంద బడి



పేద చిన్నారులకు విద్య భారం కాకూడదని.. బాల్య దశలో పనికి పంపకుండా బడిబాట పట్టేలా ప్రోత్సహించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచన నుంచి కార్యరూపం దాల్చిన అమ్మఒడి పథకం ఎంతో మంది సరస్వతీపుత్రుల మోములో ఆనందం వికసింపజేస్తోంది. ఏటా ప్రభుత్వం అందిస్తున్న నగదుతో ప్రైవేటు స్కూళ్లలోనూ చదువు సాఫీగా సాగుతోందని వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు వీఆర్‌పురం మండలంలో మూడు దఫాలుగా రూ.10 కోట్లపైగా అమ్మఒడి నగదు విద్యార్థుల తల్లుల ఖాతాకు జమైంది.

– వీఆర్‌పురం

ఉన్నత చదువులకు ప్రభుత్వ ప్రోత్సాహం | పేద విద్యార్థులకు భరోసా | చిన్నారుల తల్లుల ఆనందం

వీఆర్‌పురం మండలం

పంచాయతీలు	:	11
ప్రభుత్వ పాఠశాలలు	:	55
విద్యార్థులు	:	3.236
మొదటి విడత అమ్మఒడి		రూ.3.439కోట్లు
రెండో విడత		రూ. 3.405 కోట్లు
మూడో విడత		రూ. 3.441 కోట్లు


వీఆర్‌పురం హైస్కూల్‌లో అమ్మఒడి సమావేశంలో విద్యార్థుల తల్లులు (ఫైల్)

ఉన్నత చదువులకు భరోసా



మాది వ్యవసాయ కూలి కుటుంబం. మా పాప ఇంటర్, బాబు 8వ తరగతి చదువుతున్నారు. నేను అమ్మఒడిని వరుసగా మూడు దఫాలు అందుకున్నాను. దాన్ని పిల్లల చదువులకే వినియోగిస్తున్నాం. ఇంత మంచి పథకం నాలాంటి ఎంతో మంది పేద తల్లులకు ఆర్థిక భరోసాగా నిలుస్తోంది.

– ముత్యాల రజిత, వీఆర్‌పురం

ఆదుకుంటున్న అమ్మఒడి



నాకు ముగ్గురు పిల్లల సతానం. వ్యవసాయ కూలిగా జీవనం సాగిస్తున్నా. అమ్మఒడి పథకం నాలాంటి ఎంతో మంది పేద తల్లులకు ఆర్థికంగా ఆదుకుంటోంది. మూడు దఫాలుగా నాకు అమ్మఒడి పథకం వర్తించింది. పిల్లల చదువులకు ఎంతగానో ఉపయోగపడింది.

– జొన్నాడ పోసమ్మ, రాజుపేట

అర్హులందరికీ వర్తింపు



మండలంలో అర్హులైన ప్రతి తల్లికీ అమ్మఒడి పథకం వర్తించేలా సచివాలయ సిబ్బంది ద్వారా చర్యలు తీసుకున్నాం. ఒక వేళ సాంకేతిక లోపాల కారణంగా లబ్ధి పొందలేకపోతే మరలా వాటిని సరిచేసి మంజూరు చేస్తున్నాం. ఇంతవరకు అర్హులందరికీ అమ్మ ఒడి లబ్ధి చేకూరింది.

– ఆర్.ఫణీంద్రరెడ్డి, ఎంపీడీవో, వీఆర్‌పురం మండలం

ప్రభుత్వ పాలనలో ప్రతీ గడపకు సంక్షేమం

కొయ్యూరు: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతీ గడపకు సంక్షేమ లబ్ధి చేకూరిందని పాడేరు ఎమ్మెల్యే కె. భాగ్యలక్ష్మి అన్నారు. ఇంతటి సంక్షేమాన్ని ఏ ప్రభుత్వమూ అమలు చేయలేదన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆమె మంగళవారం శరభన్నపాలెం పంచాయతీ నిమ్మగెడ్డలో 33 ఇళ్లను తిరిగారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మఒడి నుంచి రైతు భరోసా వరకు అన్నింటిని ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ లబ్ధి పొందడం ద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలని ప్రభుత్వం వీటిని అమలు చేస్తుందన్నారు. తద్వారా అనేక మంది మహిళలు స్వయం ఉపాధి పొందుతున్నారని తెలిపారు. వేలాది మంది పేదలు పేదరికం నుంచి బయటపడ్డారని ఆనందం వ్యక్తం చేశారు.

పూలే ఆశయాల దిశగా ప్రభుత్వం

జ్యోతిబా పూలే ఆశయాలను ప్రభుత్వం సాధిస్తుందని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అన్నారు. జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా కొండగోకిరిలో పూలే చిత్రపటం వద్ద పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలనతోపాటు అనేక సమస్యలపై పోరాటం చేశారని కొనియాడారు. ఎంపీపీ బడుగు రమేష్, సర్పంచ్ కిముడు సత్యనారాయణ, ఎంపీటీసీ లోకుల సోమాగాంధీ, వైస్ ఎంపీపీ అప్పన వెంకటరమణ, ఏఎంసీ చైర్మన్ జె. రాజులమ్మ, పార్టీ మండలాధ్యక్షుడు జల్లి బాబులు, మండల కన్వీనర్ సుధాకర్, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ నాగమణి, జిల్లా కార్యదర్శి గాడి సత్యనారాయణ, ఎంపీటీసీ మల్లేశ్వరి, ట్రైకార్ డైరెక్టర్ సరస్వతి, మహిళా విభాగం అధ్యక్షురాలు సద్దా సావిత్రి, ప్రచార కమిటీ కార్యదర్శి దోని బాబ్జీ, ఎంపీ సోదరుడు గొడ్డేడి మహేశ్ పాల్గొన్నారు.


నిమ్మగెడ్డలో బ్రోచర్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

మళ్లీ జగనన్న పాలనే కావాలి


వనుగుమ్మలో గిరిజనులకు బుక్‌లెట్ అందిస్తున్న ఎమ్మెల్యే పాల్గుణ, చైర్ పర్సన్ సుభద్ర


రాజుపేట గ్రామస్తులకు బ్రోచర్ అందిస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు

గడప గడపలో ప్రజల నుంచి విశేష స్పందన

ముంచంగిపుట్టు: ఎన్నడూ లేని విధంగా ఇంటి వద్దకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు వచ్చేస్తున్నాయి, మధ్యవర్తి లేకుండా అకౌంట్‌లో డబ్బులు జమవుతున్నాయి, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ గతంలాగా తిరిగే పరిస్థితి లేదు, గ్రామ సచివాలయంలోకి వెళ్తే జవాబుదారితనంగా సిబ్బంది పని చేస్తున్నారు, అందుకే మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి అవ్వాలి, మాకు ఈ పాలనే కావాలని మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్రల ఎదుట వనుగుమ్మ పంచాయతీ అసరాడ, పనస, వనుగుమ్మ గ్రామాల గిరిజనులు అన్నమాటలివి. ఆయా గ్రామాల్లో అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి మంగళవారం ఎమ్మెల్యే, జెడ్పీ చైర్‌పర్సన్ ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నదీ, లేనిదీ గిరిజనులను అడిగి తెలుసుకున్నారు. బుక్‌లెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందన్నారు. నిరంతరం గిరిజన అభివృద్ధి కోసం పని చేసే ముఖ్యమంత్రి దొరకడం మన అదృష్టం అన్నారు. ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైస్ ఎంపీపీ భాగ్యవతి, ఎంపీడీవో కిరణ్‌కుమార్, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జగబంధు, పార్టీ మండలాధ్యక్షుడు మల్లికార్జున్, సర్పంచ్‌లు మిల్కి, రమేష్, ఎంపీటీసీలు సుబ్బలక్ష్మి, కమల, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవరత్నాలతో గడపగడపకు మేలు

వీఆర్‌పురం: వైఎస్సార్‌సీపీ పాలనలో నవరత్నాలతో ప్రతీ గ్రామంలో గడపగడపకు మేలు కలుగుతుందని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు అన్నారు. రాజుపేటలో సోమవారం రాత్రి నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 200 గడపలు సందర్శించారు. గ్రామంలో ప్రతీ ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. సమస్యలేమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రాజుపేట ప్రధాన రహదారి నూతనంగా నిర్మించాలని మహిళలు కోరారు. వీలైనంత త్వరలో సమస్య పరిష్కరిస్తామని వారు హామీ ఇచ్చారు. తహసీల్దారు ఎన్.శ్రీధర్, ఎంపీడీవో ఆర్.ఫణేంద్ర, సర్పంచ్ వడ్డానపు శారద, వైస్ ఎంపీపీ ముత్యాల భవాని, ఎంపీటీసీ బంధం విజయలక్ష్మి, పంచాయతీ సెక్రటరీ సీహెచ్.శ్రీనివాస్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు, మాజీ కన్వీనర్ పాడియం గోపాల్, రాష్ట్ర నాయకులు మాచర్ల గంగులు, ముత్యాల శ్రీనివాస్, ముత్యాల మురళి, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ బొడ్డు సత్యనారాయణ, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిషన్ సభ్యుడు చిక్కాల బాలు, మాచర్ల వెంగళరావు, చీమల కాంతారావు, రేవు బాలరాజు, ముత్యాల గౌతమ్, ఉప సర్పంచ్ ముంజపు రాము, కడుపు సాయి, కాపారపు ఉమ, పవన్, మోడెం నరేష్, వడ్డానపు చినరాజారావు, గణిత్రి రామకృష్ణ పాల్గొన్నారు.

వలసల నివారణకే ఉపాధి పనులు

అరకులోయ రూరల్: గ్రామాల్లో ఉపాధి పనులు కల్పించడంతో పట్టణాలకు వలసలు తగ్గాయని మాజీ సర్పంచ్ పాంగి చిన్నారావు తెలిపారు. సుంకరమెట్ట పంచాయతీలోని వివిధ గ్రామాల్లో మంగళవారం ఆయన విస్తృతంగా పర్యటించారు. ఉపాధి హామీ కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి వేతనదారుకు 150 రోజుల పనులు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో సీఎం జగనన్నను రెండోసారి గెలిపించేందుకు సమష్టిగా కృషి చేయాలన్నారు. మాజీ సర్పంచ్‌లు ప్రకాష్‌రావు, గొల్లోరి ప్రసాద్, వార్డు సభ్యుడు బోడన్న పాల్గొన్నారు.


వేతనదారులతో మాట్లాడుతున్న మాజీ సర్పంచ్ చిన్నారావు

జగనన్నతోనే ప్రజలకు సువర్ణ పాలన

గ్రామాల్లో వై ఏపీ నీడ్స్ జగన్‌కు విశేష స్పందన


హుకుంపేట: కొట్నాపల్లిలో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ మత్స్యలింగం, నాయకులు


దుంబ్రిగుడ: సొవ్వలో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పీటీసీ జానకమ్మ


వై.రామవరం: కె.యర్రగొండ వద్ద మాట్లాడుతున్న ప్రజాప్రతినిధులు


అరకులోయ రూరల్: ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎంపీపీ ఉషారాణి


దేవీపట్నం: డీఎన్ పాలెంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు


కూనవరం: సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న దృశ్యం


అడ్డతీగల: తిమ్మాపురంలో బోర్డును ప్రదర్శిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు మద్దాల వీర్రాజు తదితరులు


చింతూరు మండలం కుమ్మూరులో బోర్డును ప్రారంభిస్తున్న ఎంపీపీ అమల


గూడెంకొత్తవీధి: ఏబులంలో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు


మారేడుమిల్లి: కుండాడలో మాట్లాడుతున్న కన్వీనర్ సత్యనారాయణ రెడ్డి

కొయ్యూరు: డౌనూరు సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమానికి ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా నాడు ఇచ్చిన ఒక్క హామీని నిలుపుకోలేని చంద్రబాబు నేడు సరికొత్త హామీలతో ప్రజలను మరోమారు మోసగించేందుకు వస్తున్నారన్నారు. వాటిని ఎవరూ నమ్మొద్దని కోరారు. మళ్లీ సీఎంగా జగన్‌ను గెలిపించాలని కోరారు. ఈ ప్రాంతంలో రూ.40 లక్షలతో సీసీరోడ్లు నిర్మిస్తున్నామన్నారు. ఎంపీటీసీ బి. అప్పారావు, సర్పంచ్ పి. భవాని, సచివాలయాల మండల కన్వీనర్ బండి సుధాకర్, సర్పంచ్‌లు కూడా రాంబాబు, రమణ, శ్రీను, సీనియర్ నాయకులు గాడి సత్యనారాయణ, పాల్గొన్నారు.

వై.రామవరం: సంక్షేమ పథకాలు యథావిధిగా కొనసాగాలంటే జగనన్నే తిరిగి సీఎం కావాలని ఎంపీపీ కడబాల ఆనందరావు తెలిపారు. పార్టీ మండల కన్వీనర్ మామిడి అప్పారావు అధ్యక్షతన కె.యర్రగొండ గ్రామ సచివాలయం వద్ద ఎంపీపీ ఆనందరావు, జెడ్పీటీసీ కర్ర వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీలు ముర్ల జోగిరెడ్డి, వలాల విశ్వమ్మ, ఎంపీటీసీ వీరమళ్ల సుబ్బలక్ష్మి, సర్పంచ్ వెదుళ్ల సత్యనారాయణరెడ్డి మహానేత డాక్టర్ వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. అనంతరం 150 గడపలు తిరిగారు. నాయకులు కరణం కనకరాజు, తిరుపతిరెడ్డి, భారతిబాబు, బచ్చలి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

దేవీపట్నం: సంక్షేమ పథకాలు గురించి ప్రజల్లోకి విస్తృత ప్రచారం చేయాలని ఎంపీపీ కుంజం మురళీ అన్నారు. డీఎన్ పాలెంలో మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి పార్టీ జెండాను ఎగరవేసారు. అనంతరం సంక్షేమ పథకాలు బోర్డును ఆవిష్కరించారు. పల్లెనిద్ర చేపట్టారు. ఎంపీటీసీ బాపనమ్మ, నాయకులు కందుల బాబ్జీ, పోసిరెడ్డి, అబ్బాయి రెడ్డి, రమణ పాల్గొన్నారు.

కూనవరం: కూటూరు సచివాలయంలో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఎంపీపీ పాయం రంగమ్మ, జెడ్పీటీసీ గుజ్జా విజయ ఆరా తీశారు. పథకాల బోర్డు ప్రదర్శించారు. నాలుగేళ్లలో సచివాలయం పరిధిలో రూ.11.94 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. మండల జేసీఎస్ ఇన్‌చార్జి ఆవుల మరియాదాస్, మాజీ వైఎస్ ఎంపీపీ గుజ్జాబాబు, సచివాలయ కన్వీనర్లు విజయ రెడ్డి, ముత్తయ్య, కన్నమ్మ పాల్గొన్నారు.

అడ్డతీగల: తిమ్మాపురంలో పార్టీ పతాకాన్ని జెడ్పీటీసీ సభ్యుడు మద్దాల వీర్రాజు ఎగరవేశారు. అనంతరం అభివృద్ధి, సంక్షేమ పథకాల బోర్డుని ప్రదర్శించారు. ఇంటింటికీ వెళ్లి వాటిని వివరిస్తూ బ్రోచర్లను ప్రజలకు అందజేశారు. మండల జేసీఎస్ కన్వీనర్ నక్కా మోహన్, వైస్ ఎంపీపీ కరణం వీర వెంకట సత్యనారాయణ, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ గంగ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హుకుంపేట: కొట్నాపల్లిలో సంక్షేమ పథకాల బోర్డును, పార్టీ జెండాను జెడ్పీటీసీ రేగం మత్స్యలింగం ఆవిష్కరించి వాటి గురించి ప్రజలకు వివరించారు. మండలాధ్యక్షుడు గెమ్మెలి కొండబాబు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పాంగి సింహాచలం, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యురాలు పుష్పలత, జేసీయస్ మండల ఇన్‌చార్జి కె.రామకృష్ణ, ఏఎంసీ వైస్ చైర్మన్ కొండలరావు, పార్టీ గౌరవాధ్యక్షుడు గండేరు చినసత్యం, సర్పంచ్ కాకరి బొంజుబాబు, నాయకులు జైరామ్, అర్జున్, రాజారావు పాల్గొన్నారు.

దుంబ్రిగుడ: సొవ్వ పంచాయతీలో సంక్షేమ క్యాలెండర్ బోర్డును ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పీటీసీ చట్టారి జానకమ్మ ఆవిష్కరించారు. ఏ పార్టీ అమలు చేయలేనంత అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికి అందించిన సీఎం జగన్‌కే దక్కిందన్నారు. వైస్ ఎంపీపీలు శెట్టి ఆనందరావు, లలిత, పార్టీ మండలాధ్యక్షుడు మల్లేశ్వరరావు, సర్పంచ్‌లు నాగేశ్వరరావు, పార్టీ మండలాధ్యక్షురాలు శాంతి, మాజీ జెడ్పీటీసీ శ్రీరాములు, ఉపాధ్యక్షులు జగ్గునాయుడు, గణపతి, లీలారాణి, తిరుపతి, బాక సింహాచలం, నర్సింగరావు పాల్గొన్నారు.

మారేడుమిల్లి: వైఎస్సార్‌సీపీ కన్వీనర్ సత్తి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో కుండాడ సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ సార్ల లలిత కుమారి, జేసీఎస్ కన్వీనర్ గొర్లె అనిల్ ప్రసాద్ (బాబీ), కో-ఆప్షన్ సభ్యుడు గురుకు దర్మరాజు, సర్పంచ్‌లు కుండ్ల ప్రభాకర్ రెడ్డి, కారం లక్ష్మి, కొండా జాకబ్, ఏఎంసీ డైరెక్టర్ దూడ స్మిత్, వైస్ సర్పంచ్ వీరబాబు, వార్డు మెంబర్ చిరంజీవి, రామారావు, బుజ్జీనాని పాల్గొన్నారు.

అరకులోయ రూరల్: జగనన్నతోనే ప్రజలకు సువర్ణ పాలన అందుతుందని ఎంపీపీ రంజపల్లి ఉషారాణి తెలిపారు, మాడగడ పంచాయతీ సచివాలయం -2లో పార్టీ జెండా, ప్రభుత్వ పథకల సూచిక బోర్డులు ఆమె ఆవిష్కరించారు. అనంతరం భూ రీసర్వే ద్వారా వంద మంది రైతులకు పట్టాలు పంపిణీ చేశారు. వైస్ ఎంపీపీ రామన్న, సర్పంచ్ జ్యోతి, మండల కన్వీనర్ సంపత్‌కుమార్, నాయకులు మల్లేష్‌నాయక్, బాలరాజు, బేసు, నర్సింగ్, రామారావు, గాసి పాల్గొన్నారు.

చింతూరు: కుమ్మూరు గ్రామ సచివాలయం వద్ద ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సవలం అమల మాట్లాడుతూ ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. సర్పంచ్ ముచ్చిక నాగార్జున, ఎంపీడీవో రవిబాబు, కార్యదర్శి రఘు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: కర్రిముఖిపుట్టు గ్రామ సచివాలయం పరిధిలో సంక్షేమ పథకాల గురించి వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు పాంగి మల్లికార్జున్ వివరించారు. జెడ్పీ చైర్ పర్సన్ భర్త మూర్తి, ఏనుగురాయి సర్పంచ్ నరసింగరావు, మండల కన్వీనర్ కొండలరావు, మండల నేతలు అర్జున్, సురేష్, రాంప్రసాద్, పులిరాజు, దాసు, దామోదరం పాల్గొన్నారు.

వీఆర్‌పురం: ములకనపల్లి సచివాలయంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుతో కూడిన డిస్‌ప్లే బోర్డును పార్టీ నాయకులు ఆవిష్కరించారు. అనంతరం పార్టీ జెండాను ఎగురవేశారు. ఎంపీటీసీ మిడియం రమాదేవీ, సర్పంచ్‌లు బంధం జయ, పిట్టా రామారావు, పార్టీ మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి బొడ్డు సత్యనారాయణ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ డివిజన్ కమిషన్ సభ్యుడు చిక్కాల బాలు, సొసైటీ చైర్మన్ ముత్యాల మురళి, మామిడి రాజు, బంధం రాజు, నూనె శ్రీరాములు, నూనె నాగులు, తెల్లం తమ్మయ్య, కన్నయ్య, తెల్లం రాజు పాల్గొన్నారు.

పాడేరు రూరల్: గుత్తులపుట్టు గ్రామ సచివాలయం పరిధిలో వైఎస్సార్‌సీపీ జెండాను పార్టీ మండలాధ్యక్షుడు సీదరి రాంబాబు ఎగురవేశారు. సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. పనసపల్లి గ్రామంలో పార్టీ నాయకులతో కలిసి రాత్రి బస చేశారు. ఏఎంసీ చైర్మన్ కూతంగి సూరిబాబు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సీదరి మంగ్లన్నదొర, ఎంపీటీసీ సభ్యుడు దూసురి సన్యాసిరావు, సర్పంచ్‌లు గొల్లోరి నీలకంఠం, వంతాల రాంబాబు, సొమోలి లక్ష్మణరావు, కుర్రబోయిన సన్నిబాబు, గ్రామ సచివాలయ మండల కన్వీనర్ పలాసి కోటేశ్వరరావు, గ్రామ సచివాలయ కన్వీనర్లు కోడా సుశీల, మాదెల మోహన్‌రావు, ఏఎంసీ వైస్ చైర్మన్ బట్టి కొండబాబు పాల్గొన్నారు.

చింతపల్లి రూరల్: అంతర్లలో సర్పంచ్ దురియా పుష్పలత పార్టీ జెండా ఆవిష్కరించి, కరపత్రాలు విడుదల చేశారు. సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.. మండలాధ్య క్షుడు మోరి రవి, ఎంపీటీసీ జయలక్ష్మి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మీరా, జిల్లా కార్యదర్శి గణబాబు, కో-ఆప్షన్ సభ్యుడు నాజర్‌వలీ, వలంటీర్ల సంఘం అధ్యక్షుడు పరమేశ్వరరావు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: రింతాడ సచివాలయం పరిధి ఏబులం గ్రామంలో పార్టీ జెండాను పార్టీ మండలాధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్ ఆవిష్కరించారు. సంక్షేమ, అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. సర్పంచ్ బొబ్బిలి లక్ష్మణ్, నాయకులు అరుణ్, జోగిరాజు పాల్గొన్నారు.